"సరూ!"

"శేఖర్!"

"నీ కళ్ళను చూస్తోంటే ఏమనిపిస్తుందో తెలుసా?"

"వూఁ!"

"చెపల్లా మిలమిలలాడుతూ నన్ను నీ వాడిని చేసుకున్నాయి.... వాటిని...."

"వూఁ వాటిని...."



# పిసరు

## ఎమ్.వి.వి. సత్యనారాయణ

"శాశ్వతంగా నా హృదయ కవాటాలకు అతికించుకుని...."

"అబ్బ.... ఎంత ఆశ!"

"వూఁ సరూ! నువు దొరకడం నిజంగా నా అదృష్టం"

"అబ్బాయిగారూ పుల్‌స్టాప్" నేను యింకా పూర్తిగా మీదాన్ని కాలేదు!"

"పిచ్చి సరూ! నిన్ను నా దాన్ని చేసుకోవడం ఎంత సేపు?"

"అలా అంటూనే ఆరునెలలు గడిపావ్!"

"ఏం చేయను సరూ అమ్మ ఆసుపత్రిలో వుంది ఆమెకు ఆరోగ్యం బాగుపడి తిరిగి యింటికి వస్తేనే కాని ...'

"వూఁ అన్నీ మాయమాటలు!"

"సరూ"

"మరేమిటి? మీ అమ్మగారు నెల క్రితం ఆసుపత్రిలో చేరారు అంతకిముందు నువు చేసిందేమిటి?"

"సరూ నన్నే అనుమానిస్తున్నావా? నువు నా ప్రాణంలో ప్రాణం"

"నేను కాదన్నానా పిచ్చి శేఖర్! కాని లోకులు కాకులు....!'

"అయితే మనకేం? మన ప్రేమముందు వాళ్ళను దూదిపింజల్లా చూస్తాం!"

"శేఖర్! నువు నిజంగా ఎంత మంచి వాడివి నీ వంటివాడు నా భర్తగా అవుతాడంటే నేను ఎంత భాగ్యశాలిని"


వాసంతి రాయడం ఆపింది. ఆ తరువాత రాసిన చిత్తుప్రతిలోని అక్షరాలు అలికేసినట్టున్నాయి

వాసంతి చిరాకుగా అలికిన అక్షరాలపైపు చూసింది. తన తండ్రి ఏం రాసినా యిలా గొలుసు అక్షరాలతో రాస్తాడు అర్ధంకాని ఆ అక్షరాల ప్రతిలో తనను సాపు ప్రతి తయారు చేయమంటాడు. కవర్ పెడి అడ్రసుకూడా తానే రాసి పత్రిక కార్యాలయానికి తానె స్వయంగా వెళ్ళి తపాలా పెట్టెలో వేసి రావాలి అది ఎప్పుడో ఒకప్పుడు పత్రికలో వస్తుంది

తన తండ్రి రాసిన చిత్తు ప్రతులకు సాఫు రాసిరాసి తనచేతులు పీకుతున్నాయి. చిత్తుప్రతిని చదవడానికి కళ్ళు నొప్పులు పెడతాయి.

అయినా తాను రాయడం ఆపను ఆపకూడదు. ఈ రచనలే తమకు జీవనాధారం. నెలకు అయిదారు వందల రూపాయలు పంపిస్తారు పత్రికలవాళ్ళు! వాటితోనే తానూ నాన్న, అమ్మా బతకాలి! కాలం మేలు చేస్తే తనకి పెళ్ళి చేయాలి.

**తన స్నేహితురాళ్ళనందర్నీ అడిగింది తాను. వాళ్ళు తనకేం ఇవ్వగలరు? తనలాగే ఆధారపడి బతుకుతోన్న వాళ్ళేకదా! వాసంతికి తన మీద తనకే జాలి వేస్తోంది. తానే మగాడయి వుంటే? తను ఉద్యోగం సంపాదించుకునేది ముసలి తల్లిదండ్రులను పోషించుకునేది.........**




పెళ్ళి!

వాసంతికి మనసులో పులకింతలు మొదలయాయి.

పెళ్ళి తనకి నిజంగా పెళ్ళవుతుందా? ఏమో... తనకి పాతికేళ్ళ వయసు వచ్చింది. మనసులో వింత అనుభూతులు మొదలయి పదేళ్ళయింది. ఏం లాభం? తనకి ఇంతవరకూ పెళ్ళి కుదరలేదు

'పెళ్ళి కుదరక పోవడం' అన్న మాట అబద్ధం

తన తండ్రి ఆర్థిక బలహీనతకీ, తన దురదృష్టానికీ అబద్ధపు ముసుగు.

సంబంధాలు వచ్చాయి.

వస్తున్నాయి.

పోతున్నాయి.

తాను అనాకారికాదు! తనని చూసి తల తిప్పుకోలేని మగాళ్ళను చాలా మందిని చూసింది తాను, ఆ మగాళ్ళలో యువకుల నుండి ముసలాళ్ళ వరకూ వున్నారు వాళ్ళ చూపులే తన అందానికి కొలబద్దలు.

అయితే ఏం?

ఎందరో కన్నెపిల్లలను అణచినట్టుగా తనని సైతం కట్నపిశాచి అణచుతోంది.

తనను పెళ్ళి చేసుకోవడానికి ఒక ప్రబుద్ధుడు పదివేలడిగాడు.

అతడు అనాకారి

అతడి అనాకారితనానికి పదివేలు ఎదురు యివ్వవలసి వుంది

దౌర్భాగ్యపు యువతరం!

ఈ యువతరంలో తప్పపుట్టినవాడు శేషగిరి!

శేషగిరి!

వాసంతి కళ్ళు మూసుకున్నది. మెదడు పొరలమీద శేషగిరి నవ్వుతూ నిలబడ్డాడు తన కళ్ళలోకి చిలిపిగా చూస్తున్నాడు శేషగిరి!

శేషగిరికి ముప్పయ్యేళ్ళుంటాయి. ఎర్రగా, లావుగా, ఎత్తుగా వుంటాడు. వొంకీలజుత్తు ఒలిపికళ్ళూ. కొనదేరిన ముక్కూ....

ఎం.ఏ. చదివాడు. ఫస్ట్ క్లాసులో పాసయాడు.

ఉద్యోగ ప్రయత్నంలో వున్నాడు. ఉద్యోగం అంటూ వస్తే నాలుగంకెల జీతగాడు.

తన బ్రతుకు నందనవనం:

తామిద్దరూ ప్రేమసింహాసనంమీద....

"వాసంతీ"

వాసంతి వులిక్కిపడింది.

ఆలోచనల దారం ఫటుక్కున తెగింది"

తండ్రి వస్తున్నాడు.

"ఫెయిర్ కాపీ రాస్తున్నావా తల్లీ!" గదిలోకి వచ్చాడు సీతారామయ్య

"ఒక కథ రాశాను నాన్నా" అందివాసంతి.

"ఏ కథ?"

"ప్రేమభిక్ష!"

"గుడ్. "ఈ తరం" పత్రికకు పంపించెయ్యి. రిటర్న్ పోస్టేజీ కవర్ పెట్టక, వేసుకు తీరతాను"

"అలాగే నాన్నా! మూడు గంటల పోస్టుకీ అందిస్తాను"

"ఇప్పుడు ఏ కథను ఫెయిర్ రాస్తున్నావు తల్లీ"

"త్యాగం"

"త్వరగా రాసెయ్యి. మాసపత్రికకు సీరియల్ భాగం పంపించాలి!"

"అలాగే నాన్నా! నాకు ఇక్కడ అర్థంగాక ఆలోచిస్తున్నాను"

"అలాగా ఏదీ చివర వాక్యం చదువు"

వాసంతి చిత్తు ప్రతివైపు చూచింది.

"శేఖర్! నువు నిజంగా ఎంత మంచివాడివి నీ వంటివాడు నా భర్తగా అవుతాడంటే నేను ఎంత భాగ్యశాలిని"

"ఆ మాటలు హీరోయిన్‌వి"

"అవును నాన్నా సరోజ అంటుంది."

"ఏముంది? ఇప్పుడు శేఖర్ అంటాడు. 'అదృష్టం నీదికాదు నాది! అని అంతే"

వాసంతి తలూపింది.

రాత అర్థం గాకపోతేఅక్కకడ నీ సొంత డైలాగులు రాయి తల్లీ! ఔచిత్య భంగం కలగనంతవరకూ ఫరవాలేదు"

"అలాగే నాన్నా"

వాకిట్లో సైకిల్ బెల్ వినిపించింది.

"పోస్టమాన్ వచ్చాడు" సీతారామయ్య గొణుక్కుంటూ బయటకు నడిచాడు.

వాసంతి తండ్రి వైపు చూసింది.

ఆమె కళ్ళల్లో నీటిపొర కదిలింది.

కాయకష్టంలేని సన్నటి శరీరం ఆయనది. వయసు తెచ్చిన ముద్రతో వెన్ను వంగింది. రాసిరాసి కాబోలు రక్తం యిగిరింది. ఎముకల మీద నరాలు ఎగదన్నుతున్నాయి.

ఈ వయసులో ఆయనచేత ప్రేమకథలు రాయిస్తోంది ఆకలి!

వాసంతి నిట్టూర్చింది

తిరిగి రాతలో పడింది

గుమ్మం బయట అలికిడయింది.

సీతారామయ్య లోపలకు వచ్చాడు. ఆయన చేతిలో బరువైన కవరూ, రెండో చేతిలో వంద రూపాయలనోటూ మరియొర్డరు ముక్కా వున్నాయి.

"'ఈతరం' పత్రికవాళ్ళు వంద పంపించారు. వెచ్చాల కొట్టులో యాభై జమకట్టు. మిగతా యాభైలో మువ్వయి ఇంటి అద్దెకీ. ఇరవై బియ్యమూ తీసుకురా." అన్నాడు సీతారామయ్య



ఒకడుగా

పిచ్చాసుపత్రి సూపరింటెండెంట్ పిచ్చయ్యగారికి బదిలీ అయ్యింది.

ఆ సందర్భంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. దాంట్లో పిచ్చి చాలా వరకూ తగ్గిపోయిన ఓ పేషెంట్ ఇలా మాట్లాడాడు

పిచ్చయ్యగారునిగర్వి. మంచివావారు, మాలో ఒకడుగా ఇన్నాళ్ళు మెలిగారు."

—ఎ ఆర్ ప్రభావతి (విజయవాడ)

ఆయన గొంతులో నీరసమూ, విసుగూ కనిపిస్తున్నాయి

వాసంతి ఆయన చేతిలోని కవరు అందుకుంది.

వారధి పత్రికనుండి తిరిగివచ్చిన కథ!

కవరు తెరచి చూసింది!

'అబల' కథ. గొలుసుకట్టు రాతలో వుంది.

"ఈ కథ నువ్వే రాసుకున్నావా నాన్నా?" అడిగింది వాసంతి.

"అవును తల్లీ! ఆ రాత్రి నువు ఫెయిర్ రాసిరాసి అలిసిపోయి నిద్రపోయావు. నిన్ను శ్రమపెట్టలేక నేనే రాసుకున్నాను!"

"ప్చ్....నాన్నా! ఏకంగా ఫెయిరే రాయవచ్చుకదా!"

"ఏమిటో తల్లీ! రఫ్ రాయడం అలవాటైపోయింది"

"వాసంతీ!" వంటింట్లోంచి వినిపించింది.


"వస్తున్నాను. ఉండు నాన్నా అమ్మ పిలుస్తోంది!"

వాసంతి లేచింది. కలం మూసి బల్లమీద పెట్టింది. వంద రూపాయల నోటు కలంకింద పెట్టింది. వంటింటివైపు నడిచింది.

* * *

పోస్టాఫీసులోంచి బయటపడింది వాసంతి. చేతిలో వున్న చీటీని ఒకసారి చూసుకుంది. తల్లి ఇచ్చిన చీటీ అది. ఆ చీటీలో వున్న వస్తువులు తీసుకురాకపోతే రాత్రినుండి తాము ముగ్గురూ పస్తు పడుకోవాలి.

నాన్నదగ్గర డబ్బులేవు.





**వస్తుందా ?**

రైలు నడుస్తోంది
"సికింద్రాబాదుస్టేషన్ వస్తోందండీ?"
అడిగాడు ఆసామీ తోటి ప్రయాణీకుణ్ని.
"స్టేషన్ రాదండి. రైలే అక్కడికి వెళుతుంది" అన్నాడతను.

—సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోమకొండ)

వెచ్చాల కొట్టువాడు యాభై జమ రాసుకుని గొణుక్కున్నాడు.

అతడికి ఇంకా తీర్చవలసిన బాకీ నాలుగు వందల ముప్ఫయ్!

తన స్నేహితురాళ్ళనందర్నీ అడిగింది తాను.

వాళ్ళు తనకేం ఇవ్వగలరు? తనలాగే ఆధారపడి బతుకుతోన్నవాళ్ళేకదా!

వాసంతికి తనమీద తనకే జాలివేస్తోంది!

తానే మగవాడయి వుంటే?

తను ఉద్యోగం సంపాదించుకునేది. ముసలి తల్లిదండ్రులను పోషించుకునేది.

అయితే సెన్త్‌తో తన చదువుకు నాశం పడింది.

పెళ్ళి భ్రమతో తనకి ఎలాంటి పనీ చూడ లేదు తండ్రి!

'ఆయన మాత్రం ఏంచేయగలడు? తనకి పెళ్ళిచేసి వదిలించుకుంటే ఆయనకి బరువు దించుకున్నట్టవుతుంది మరి!

వాసంతి ఇంట్లోకి నడిచింది.

తల్లి ఆమెను దీనంగా చూచింది.

వాసంతి తల దించుకున్నది.

నరసమ్మ ఆమెను సమీపించి తలమీద నిమిరింది.

"నాకు తెలుసునమ్మా! డబ్బున్నవాడికే ప్రపంచంలో డబ్బు పుడుతుంది" అంది నరసమ్మ

వాసంతి మాట్లాడాలని ప్రయత్నించి విఫల మయింది.

నరసమ్మ ఆమె చేతిలో ముప్పైరూపాయలూ చిల్లరా పెట్టింది.

"ఎక్కడివమ్మా!" అడిగింది వాసంతి.

"ఇత్తడి బిందె తాకట్టు పెట్టాను!"

వాసంతి తెల్లబోయింది తల్లి ఇత్తడి బిందెను తాకట్టుపెట్టినందుకు కాదు తాకట్టు పెట్టగల వస్తువులు ఇంకా తమ ఇంట్లో వున్నందుకు!

తల్లి చేతిలోని డబ్బు తీసుకుని సంచితో బయలుదేరింది వాసంతి.

"వచ్చేటప్పుడు కుంకుడు కొనుక్కురా...." అంటోంది తల్లి.

వాసంతి తలూపి రోడ్డెక్కింది.

ఆమెముందు సైకిలు ఆగింది.

శేషగిరి ఆమెను నవ్వుతూ చూశాడు.

"మీరా....!" అంది వాసంతి.

శేషగిరి ఆమె ప్రక్క నడవసాగాడు.

"వాసంతీ" పిల్చాడు శేషగిరి.

"చెప్పండి" అంది వాసంతి.

"నేను ముక్కుసూటిగా మాట్లాడుతున్నం దుకు ఏమీ అనుకోనవుగదా!"

"ఊహుం...."

"మీ ఇంట్లో పరిస్థితులు నాకు ఎప్పటికప్పుడు తెలుస్తున్నాయ్!"

"మా యింట్లో పరిస్థితులా? వాటికేం?"

"వాసంతీ ప్లీజ్.... మనమధ్య దాపరికం అనవసరం. నేను పూర్తిగా నీవాడిని నీ కష్ట సుఖాలు నావి"

"ఇప్పుడు మాత్రం నేను కాదన్నానా?"

"మీ యింట్లో పరిస్థితి గురించి ఒక్కరోజు కూడా నువు నాతో చెప్పలేదేం?"

"పరిస్థితులకేమిటి చెప్పండి! నాన్నగారు కథలు రాస్తారు. వచ్చిన డబ్బుతో ఏదో ఒక రకంగా కుటుంబం వెళుతోంది."

"కుటుంబం గడవటం కష్టంగా లేదూ!"

"జీవితమన్నతర్వాత ఒడిదుడుకులు తప్పవ్ కదా!"

"నా దగర ఇంకా ఎందుకు దాస్తావ్?"

"దాస్తున్నానా?"

"ఈరోజు మీ అమ్మగారు బిందె తాకట్టు పెట్టారు!"

వాసంతి కళ్ళు మూసుకుంది.

ఇబ్బందిలో వుండటం ఒక ఎత్తూ. ఆ విషయం ఆత్మీయులకు తెలియడం మరో ఎత్తూ అంతకే తాను జవాబు చెప్పలేకపో తోంది.

"నాకు ఎలా తెలుసా అని ఆశ్చర్యపో తున్నావా?"

"ఊం!"

"మా అమ్మ బిందె తాకట్టుపట్టింది దుర దృష్టవంతుడిని. అమ్మకి బిందె వుంచుకొన కుండా డబ్బు ఇవ్వమని చెప్పలేకపోయాను!"

"మీకెందుకు శ్రమ"


"శ్రమకాదు వాసంతీ! మీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపితే అమ్మకి మన విషయం గురించి అనుమానం రావచ్చును"

"ఎప్పటికయినా తెలియవలసిందేకదా!"

"వాసంతీ! తెలియవలసిన అవసరంలేదు తెలుసా?"

"ఏమిటి మీరనేది?" వాసంతి తెల్లబోయింది.

"వాసంతీ! ఎంతకాలం మనం ఇలా తల్లి దండ్రులమాటున అణగిమణగి వుంటాం?"



"పెళ్ళయేటంతవరకూ!"

"మా అమ్మ నామీద యాభై వేలవరకూ ఆశపెట్టుకుంది!"

"చదువుకున్న కొడుకుమీద తల్లికి ఆశలు వుంటాయ్!"

"వాసంతీ!"

"అవునండీ! మీరు నాకు ఆ మాట చెప్పి వుండకూడదు"

"నేనో పథకం ఆలోచించాను"

"ఏమిటది?"

"మనిద్దరం కలిసి విశాఖపట్నం వెళ్ళిపోదాం!"

వాసంతికి గుండె తెగిపడి తిరిగి అతుక్కున్నట్లయింది.

"లేచిపోవడమా!"

"కిట్టనివాళ్ళు రకరకాలు అనుకుంటారు!"

"...... ... ..... ..."

"వాసంతీ! నాకు ఉక్కు ఫ్యాక్టరీలో వుద్యోగం వస్తుంది నిన్ను పోషించుకోగలను!"

"ఉక్కు ఫ్యాక్టరీలో ఎం ఏలు చదివినవాళ్ళు ఏంచేస్తారు?"

"నీ కోసం ఎంత చిన్న వుద్యోగం అయినా చేస్తాను"

వాసంతికి విశాఖనగర జీవితం కళ్ళముందు కదులుతోంది.

మార్కెట్టు ముందాగింది వాసంతి.

ప్రక్కకు చూచింది

త్రుళ్ళిపడింది. శేషగిరిలేడు. ఆ స్థానంలో తండ్రి నిలబడివున్నాడు

"నీకు అతనితో పరిచయం ఎంత కాలం నుండి తల్లీ" అడిగాడు సీతారామయ్య.

వాసంతి తడబడింది

"పదమ్మా! మార్కెట్టు చేద్దాం" మాట మార్చాడు తండ్రి

తిరుగు ప్రయాణంలో వాసంతి. విషయమంతా చెప్పింది.

సీతారామయ్య బలంగా నిట్టూర్చాడు.

"ఉద్యోగంకోసం ప్రయత్నిస్తాడు. ఇంకా వుద్యోగం రాలేదుకదా!"

"అవును నాన్నా! ఇంకా రాలేదు!"

సీతారామయ్య పెదిమలు బిగించాడు

"విన్న తిరిగి వచ్చిన కథ 'అబల' చదివావా?"

"లేదు నాన్నా!"

"అమ్మా వాసంతీ! శేషగిరిని నమ్ముతున్నావా?"

వాసంతి తలదించుకుంది

"అతడితో వెళ్ళిపోతావా తల్లీ!"

"నాన్నా! చెప్పలేను!"

"చెప్పు తల్లీ! నీ తండ్రిగా కాదు! అడిగేది నీ మిత్రుడిగా...." సీతారామయ్య గొంతు గడగడలాడింది.

"నాన్నా! మీరు ఎంతకాలం నన్ను




దండగ

"ఈ బూట్లు వందరూపాయలు పెట్టి కొన్నావా? శుద్ధదండగ. రోల్డుగోల్డు గొలుసువచ్చేది" అన్నాడు ఆనందరావు ఆత్మారావుతో.

"నిజమే...... గొలుసు కాళ్ళకి ఎవరు వేసుకుంటారు?" అన్నాడు ఆత్మారావు

—ఎ ఆర్. ప్రభావతి (విజయవాడ)

పోషించగలరు?"

సీతారామయ్య ఆమె మొహంలోకి విస్మయంగా చూశాడు.

"నాన్నా! అనుమతించు. శేషగిరిని పెళ్ళి చేసుకుంటాను!"

"శేషగిరివాళ్ళ అమ్మను ఎదిరించగలడా?"

"నాన్నా! ఇక్కడ మా పెళ్ళి జరిగితే ఆమె మిమ్మల్ని మాత్రం వుండనిస్తుందా? ఆమె


భారతదేశపు అతిచిన్న ప్రెషర్ కుక్కర్

365 రోజులవరకు విడిభాగాలను ఉచితంగా యిచ్చే ఏ నిబంధనలేని గ్యారంటీతో


బులెట్ ప్రెషర్ కుక్కర్

- 14 సైజులలో రెండు వేరువేరు మోడల్‌లో భారత దేశపు ఏకైక కుక్కర్
- భారతదేశపు అతిచిన్న 2 లీటర్ల ప్రెషర్ కుక్కర్
- రూ. 1/- మాత్రమే ధరగల లేటెస్ట్ సేఫ్టీ వాల్వ్ పరికరముగల భారతదేశపు ఏకైక కుక్కర్
- 365 రోజులవరకు విడిభాగాలను ఉచితంగా యిచ్చే ఏ నిబంధనలేని గ్యారంటీగల భారతదేశపు ఏకైక కుక్కర్




5 సం॥ల గ్యారంటీ

ఎలైట్ ఏజన్సీస్ 7, 8, 9, జగదీశ్ మార్కెట్, ఆబిడ్స్, హైదరాబాద్-1 ఫోన్: 223148




### ఎందుకు ?

"ఈ సినిమాలో నాది మూగపాత్ర అన్నారు బాగానేవుంది కానీ సినిమా అంతా మాఇంట్లోనే తీస్తానంటున్నా రెందుకు!" అన్నాడు హీరో హనుమంతరావు

"మీ ఇంట్లోనే అయితే నటన సహజముగా వుంటుందని ..." చెప్పాడు వాస్తవిక డైరక్టరు వామనరావు.

—ఎ ఆర్. ప్రభావతి (విజయవాడ)

నోరు మహాచెడ్డది!"

"అందుకని!"

"నేనూ శేషగిరీ విశాఖపట్నంవెళ్ళి పెళ్ళి చేసుకుంటాం!"

"శేషగిరి నిన్ను ఎలా పోషించుకుంటాడు?"

"అన్ని బంధాలకంటే ప్రేమబంధం గట్టిది!"

"ఇది నా కథలోని సంభాషణ!"

"కథ అయినా జీవితం అయినా వున్న విషయమే కదా రాస్తావు".

"పిచ్చికల్లీ!" వేదాంతిలాగా నవ్వాడు సీతారామయ్య.

జీవిత వాస్తవాలలో లేని మెరుపు కథలలో వుంటుంది. అంత మాత్రాన జీవితం కథలాగా నడవదు! ముగియదు"!

"అయితే నువు రాసేవన్నీ మెరుపు కృత్రిమంగా అతికించిన కథలన్న మాట".

నేను రాసేది సాహిత్యం విలువలు పెంచడానికి అనే భ్రమ నాకు ఎన్నడూ లేదు".

"మరి"

"రైలులో ప్రయాణిస్తాడు అతడికి పుఋసుపోవాలి. జీవితంలో అలసిపోతాడు అతడికి సేదతీరాలి. వంటికి పిప్పరమెంటు ఎలా హాయిని ప్రసాదిస్తుందో నా ప్రేమకథలూ అంతే! పాఠకుడి మేధస్సుకు తాత్కాలికమైన రిలీఫ్‌ని యిస్తాయి"!

"కథలు వాస్తవంగా వుండేలాగా రాయలేవా?"

"రాయగలను కాని పత్రికలు వేసుకోవు".

'ముందు రాసిచూడు నాన్నా"!

"నా ఆవేదనకి నీ సమస్యకి చిత్రణ 'అబలకథ' దాన్ని పత్రికలన్నీ త్రిప్పికొట్టాయి"!

"నిజమా?"

"అవునుతల్లీ".

ఇద్దరూ ఇల్లు సమీపించారు.

నస్సమ్మ వాళ్ళకోసం ఎదురుచూస్తోంది.

* * *

వాసంతి మంచంమీద అటూ ఇటూ కదిలింది. కళ్ళు ససేమిరా మూతలు పడనంటున్నాయి. తలంతా దిమ్ముగా వుంది.

'అబల' కథ చదవకముందు తలలో దిమ్ములేదు.

'అబల' కథలోని పాత్రలు తన మనసును చీకాకు పరిచాయి ఆ కథలోని స్వరాజ్యం పాత్ర తన మెదడుమీద స్పష్టంగా కనిపిస్తోంది.

ఆమె నుదుట కుంకుమ చెరిగిపోయి వుంది.

తల పాయలుగా విడిపోయింది.

ఆమె కళ్ళలో ఆవేదన!

బుగ్గన కన్నీటి చారలు.

ఒంటిన మాసికల చీరా, చిరిగిన రవికా!

వాటి వెనక ఎముకల గూడు!

స్వరాజ్యం అతడిని గుడ్డిగా ఆరాధించింది.

సర్వస్వాన్ని అర్పించుకుంది.

అతడు ఆమెను పెళ్ళిచేసుకుంటానని చెప్పి పట్నం లేవదీసుకు వెళ్ళాడు

అతడికి ఆశించినట్టు వుద్యోగం దొరకలేదు.

ఇద్దరూ తిండిలేక మలమల మాడిపోయారు.

అతడు ఆమెను పుట్టింటికి వెళ్ళమని నిర్బంధించాడు.

ఆమె గర్భవతి

అతడు మాయమైపోయాడు.

ఎవరో ఆమెను ఆదరించారు.

పురుడు పోశారు. ఆడబిడ్డ.

ఆమె నూతిలోకి దూకింది.

ఆసుపత్రిలో మరణంతో సమరం సాగించింది.

పురుడు పోసిన దయామయులకు ఆడబిడ్డ దక్కింది.

స్వరాజ్యం!

వాసంతికి గుండె ద్రవించింది.

స్వరాజ్యం పాత్రను నాన్న అద్భుతంగా తీర్చిదిద్దాడు. స్వతంత్ర భావాల వ్యక్తిగా ఆమె తాను కోరుకున్నవ్యక్తితో లేచి వెళ్ళిపోయింది తాపైనా బ్రతుకైనా అతడి తోడిదే అనుకుంది.

కడుపులోని శిశువు కోసం బతికింది.

ఆ శిశువు ప్రపంచం చూశాక తాను కళ్ళు మూసింది.

స్వరాజ్యం పాత్ర పోషణ అక్కడే దెబ్బతిన్నది.

ఆత్మ స్థైర్యం మూర్తీభవించిన స్వరాజ్యం ఎందుకు మరణిస్తుంది?


ఆమెకు పుట్టినబిడ్డ ఏం కావాలి?

ఆ కథలో నాన్న చెప్పిందేమిటి?

స్వరాజ్యం సమస్యకు పరిష్కారం చావు ఒక్కటేనా?

నాన్న కథలలో ఆశావాదం కనిపిస్తుంది.

అటువంటి నాన్న ఈ కథను ఏవుద్దేశ్యంతో



## మీరుమెచ్చే నవలలు

### లల్లాదేవి

కృష్ణవేణి తెనుగులకీర్తి ... 10.50
మ్యాన్లైమహవీగసురు 10.50
రుద్రమ్మభుజశక్తి ... 10.00
నాయకీ నాగమ్మ ... 9.00
మాతెలుగుతల్లి ... 10.50
కలెక్టర్ కృష్ణ .... 12.50
వసంతరాగం .... 10.00
మావ్వారంమధురవాణి 10.50

### ఎన్. భారతీదేవి

లవ్ బర్డ్స్ ..... 10.00
ఆశా సౌధాలు .... 11.00
రవిమానసప్రియ 9.00
సంసారంలోసరాగాలు 10.00
ప్రేమిస్తే పెళ్లవుతుందా! 10.00
సంధ్యాసమయంలో 8.00

### కావిలిపాటివిజయలక్ష్మి

మనసు–మనువు 7.50
లలితాదేవి .... 7.50
రాగవల్లరి ..... 7.00
గులాబిముళ్ళు 6.00
వాగ్దానం ..... 7.50
సంఘర్షణ ..... 4.00
తెరల వెనుక ... 4.50
మూగవేదన ... 7.00

జయంతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్
విజయవాడ-2

SUVARNA



వివాహాది శుభ కార్యములకు,
విందు భోజనములకు,
ప్రతి నిత్యము మీ ఇంటి వాడుకకు.
నమ్మకమైన
పాత బియ్యం
పరి శుభ్రముగా బాగు చేయబడినవి.
శ్రీవిజయ రైస్ కంపెని
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ చేసిన వెంటనే హోమ్ డెలివరీ చేయబడును
ఫోన్: 73704



పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖముల గల పవిత్ర రుద్రాక్షలు చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును కోరినవారికి దరలపట్టి పంపబడును హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.



నరముల బలహీనత, గుప్త రోగములకు
ఉత్తమ చికిత్స!
పెండ్లి ముందు, పెండ్లి తర్వాత
సంప్రదించండి!



(Govt. Regd.)
Dr. Z. H. ROY
Dr. K. Kesava Rao
(Govt. Regd)
ఆసియా క్లినిక్
ఆర్.టి.పి. క్రాస్‌రోడ్
సంధ్య టాకీస్ ఎదుట,
హైద్రాబాద్-500020
కృష్ణాటాకీస్ వద్ద, కడప-1



సినీ తారలు
శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫోటోల సెట్టు 5రూ. ఎన్టీఆర్, ఎఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజులఫోటోల సెట్టు 6రూ. తెలుగు, హిందీతారల అడ్రసులు (ఫోనునంబర్లతోసహా) గల పుస్తకం 2రూ.ఎం.ఓ. చేయండి!
వై.కె.మూర్తి
దాసరివారివీధి, విజయవాడ-2
SUVARNA


రాసినట్టు!

వాసంతి తల విదిలించింది–

ఆలోచనలతో నరాలు వుబ్బి మెదడు బరువెక్కుతోంది.

గబగబ వెళ్ళి తండ్రిని లేపింది.

తన సమస్యలను, తనలో రేకెత్తిన ప్రశ్నలను ఆయన ముందుంచింది.

సీతారామయ్య ఆమెను మంచంమీద కూర్చుండబెట్టుకున్నాడు

"నరసూ!" పిల్చాడు సీతారామయ్య.

నరసమ్మ కళ్ళు నులుముకుంటూ లేచింది.

"మీ అమ్మ బిడ్డను కననితల్లి" అన్నాడు సీతారామయ్య-

నరసమ్మ మూగగా చూచింది.

వాసంతికి అయోమయంగా వుంది.

"అమ్మా వాసంతీ! ఈ నిజం చెప్పవలసిన సమయం ఎదురవ్వకూడదని ఆశించాను తల్లీ! గుండె నిబ్బరం చేసుకో", సీతారామయ్య గొంతు కీచుమంటోంది.

"నిజమేనమ్మా! నువు నా బిడ్డవు కాదు! పెంచుకున్నాం.

"ఆయితే మా అమ్మ...."

"వ్యభిచారి".

"...................."

"అమ్మా! వాసంతి! కథలకున్న మెరుపు వాస్తవ చిత్రణలకు వుండదు 'అబల కథ ఎక్కడయినా అచ్చయివుంటే సంతోషించె వాడిని. నా గుండెలోని కోతకి ఒక అర్థమూ, అంతమూ లభించేవి. పాఠకులకు కావలసినవి పత్రికలు వేసేవి మెరుపు కథలు తల్లీ! మెరుపు కథలూ పిప్పరమెంట్లూ ........ సీతారామయ్య ఏడుస్తున్నాడు. నిశ్శబ్దంలో కీచురాయిలాగా.

* * *

ప్రియమైన శేషగిరీ,

మీరు మీ కాళ్ళమీద నిలబడండి మన బంధువుల కళ్ళ ఎదుట నాచెయ్యి పట్టుకోండి. నేను మీవెంట ఏడడుగులు కాదు.... జన్మంటూ వుంటే ఏడు జన్మలు నడుస్తాను,

మీ వాసంతి.

వాసంతి కార్డుమీద ప్రక్కయింటి చిరునామా రాస్తోంది.

ఆమెకళ్ళలో నిశ్చలత,

కొత్త ధైర్యం!!

భవిష్యత్తు మీద ఆశ!!!

*